# 23- జుమా రోజు యొక్క ధర్మాలు, సంస్కారాలు

عن أبي سعيد الخدري ﵁ أن النبي ﷺ قال: **من قرأ سورة الكهف يوم الجمعة أضاء له من النور ما بين الجمعتين**.

ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారని, అబూసఈద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**ఎవరయితే జుమా రోజు సూరె కహ్ ఫ్ పఠిస్తారో, వారి కోసం రెండు జుమాల మధ్య జ్యోతి ప్రకాశిస్తూ ఉంటుంది**". (హాకిం, బైహఖి).

عن عبد الله بن بسر ﵁ قال: جاء رجل يتخطى رقاب الناس يوم الجمعة والنبي ﷺ يخطب، فقال النبي ﷺ: **اجلس فقد آذيت وآنيت**.

అబ్దుల్లాహ్ బిన్ **బుస్ర్** రజియల్లాహు అన్హు  కథనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుమా రోజు ప్రసంగిస్తుండగా ఒక వ్యక్తి పంక్తులను చీల్చుకుంటూ ముందుకు దూసుకొని వస్తుండగా చూసిన ప్రవక్త ఇలా ఆజ్ఞాపించారుః "**కూర్చో, నీవు ఆలస్యంగా వచ్చావు. చాలా బాధ కలిగించావు**". (అబూదావూద్, నసాయి).

عن أبي هريرة ﵁ أن النبي ﷺ قال: **إذا قلت لصاحبك يوم الجمعة أَنصت والإمام يخطب فقد لغوت.**

**"జుమా రోజున ఇమాం ప్రసంగిస్తున్నప్పుడు, నీవు గనుక నీ (ప్రక్కన కూర్చున్న) సహచరునితో 'నిశబ్దంగా ఉండు' అని అన్న కూడా నీవొక పనికిమాలిన కార్యమునకు పాల్పడిన వాడవుతావు".** (బుఖారి, ముస్లిం).

عن أوس بن أوس ﵁ قال: قال رسول الله ﷺ: **إن من أفضل أيامكم يوم الجمعة فأكثروا عليّ من الصلاة فيه، فإن صلاتكم معروضة عليّ، قالوا: يا رسول الله ﷺ كيف تُعرَض صلاتنا عليك وقد أرِمت؟ قال: إن الله حرّم على الأرض أجساد الأنبياء.**

ఔస్ బిన్ ఔస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త ﷺ ఇలా తెలిపారుః **"మీకున్న ఈ రోజుల్లో అన్నిటికన్నా మహోత్తరమైన రోజు జుమారోజు. ఆ రోజు మీరు నాపై దరూద్ అధికంగా పంపండి. మీ దరూద్ నా వరకు చేరుతుంది".** అనుచరులడిగారుః ప్రవక్తా! మీ వరకు దరూద్ ఎలా చేరుతుంది? మీరు చనిపోయి మట్టిలో కలిసిపోతారు కదా?. దానికి సమాధానంగా ప్రవక్త ﷺ ఇలా చెప్పారుః **"అల్లాహ్ భూమిపై ప్రవక్తల దేహాలను నిషిద్ధపరిచాడు".** (అంటే వారి దేహాలను భూమి నష్టపరచదు). (అబూదావూద్, ఇబ్ను మాజ).

## విశేషాలుః

1- జుమా నమాజుకు శీఘ్రముగా వెళ్ళుట అభిలషణీయం.

2- జుమా ప్రసంగ సమయంలో నిశబ్దంగా ఉండుట తప్పనిసరి.

3- జుమా రోజున సూరె కహ్ ఫ్ పఠించుట.

4- జుమా రోజున ప్రవక్త ﷺ పై దరూద్ అధికంగా చదవాలి.